విశాలాంధ్ర విజయనగరం

పేజి నెం. 8

మంగళవారం 7, జనవరి 2025

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 163 వినతులు స్వీకరణ

రీ ఓపెన్ అయిన వినతులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, డి.ఆర్.ఓ. ఎస్.శ్రీనివాసమూర్తి, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, మురళి తదితరులు వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై 163 వినతులు అందాయి. రెవిన్యూ శాఖకు సంబంధించి 123, మునిసిపల్ శాఖకు 05, డి.ఆర్.డి.ఏకు 18, మున్సిపల్ శాఖ కు 05, డి.పి.ఓ కు 05 చొప్పున వినతులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా అధికారులతో వినతుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షించారు. సంతృప్తికర రీతిలో పరిష్కరించక మళ్లీ రీఒపెన్ చేసిన వినతులపై సమీక్ష నిర్వహించారు. రీ ఓపెన్ కేసు లు లేకుండా చూడాలని పదే పదే చెప్తున్నా ఎందుకు రీ ఓపెన్ అవుతున్నాయని రీ ఓపెన్ అయిన శాఖల అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చూడకుండా ఉన్న వినతులు కూడా ఉన్నాయని, అధికారులు వినతులు వెంటనే చూడని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని , సి.ఎం.ఓ కు పంపే మినిట్స్ లో వారి పేర్లను నమోదు చేస్తామని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి వినతులు సరిగా పరిష్కరించని కారణంగా రీఒపెన్ చేయడం జరిగిందని, వాటిని ఆయా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్థికేతర వినతులన్నింటికి తగు పరిష్కారం చూపాలని , ఫార్వర్డ్ చేయవద్దని తెలిపారు.

జిల్లాలో ఓటర్ల సంఖ్య 15,66,438

మహిళా ఓటర్ల సంఖ్యే అధికం

విశాలాంధ్ర-విజయనగరం: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అనంతరం ఓటర్ల తుది జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రకటించారు. దీని ప్రకారం జిల్లాలో ప్రస్తుతం 15,66,438 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 7,72,393 కాగా, మహిళలు 7,93,974, థర్డ్ జెండర్ 71 మంది ఉన్నారు. గత ఏడాది అక్టోబరు 29న ప్రచురించిన ముసాయిదా జాబితాలో 15,64,530 మంది ఉండగా, తుది జాబితా నాటికి సుమారు 2 వేల మంది ఓటర్లు పెరిగారు. అత్యధికంగా విజయనగరం నియోజకవర్గంలో 2,58,310 మంది ఓటర్లు ఉండగా, అతి తక్కువగా చీపురుపల్లి నియోజకవర్గంలో 2,05,761 మంది ఉన్నారు. ఎప్పటిలాగే జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధిక సంఖ్యలో ఉండటం విశేషం.

బోడిమెట్టలపై బాంబులమోత...?

- ఆగని రిగ్ బ్లాస్టింగ్ లు
- పట్టించుకోని పోలీస్, గనులశాఖ అధికారులు
- రాతి క్వారీల లైసెన్సులు రద్దు చేయాలంటున్న గ్రామస్తులు



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు పెద దుంగాడ రెవిన్యూలోని రాతి మెట్టలైన బోడి మెట్టలపై రిగ్గు బ్లాస్టింగ్లతో రాతి క్వారీల యజమానులు బాంబుల మోత మోగిస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలు పెదదుంగాడ, చినదుంగాడ, కొలుకుపాలెం,కడకండ, వావిలపాడు, నల్లబిల్లి, శ్యామలాదేవి అగ్రహారం, వీలుపర్తి,వెళదాం,బొర్రవలస, గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురై ఆందోళన చెందుతున్నారు.పెద బోడిమెట్ట,సర్వే నెంబరు 7లలో నిర్వహిస్తున్న రాతి క్వారీలలో క్వారీ నిర్వహకులు రిగ్గులతో రంధ్రాల కోసి బ్లాస్టింగులు చేయడంతో బ్లాస్టింగ్ పేలుళ్లకు గ్రామాలు దద్దరిల్ల డంతోపాటు ఇల్లులు వణుకుతూ బీటలు వారడంతో పాటు ఇళ్లల్లో ఉన్న సామాన్లు నేలకు రాలుతున్నాయి.ఇంత జరుగుతున్నా పోలీస్ అధికారులు గాని కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పాటు భూగర్భ గనుల శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని చెప్పవచ్చు.అలాగే వీలుపర్తి రెవిన్యూలో సర్వేనెంబర్ 6లో రాతి క్వారీలు నిర్వహిస్తే సమీపంలో ఉన్న బొర్రవలస గ్రామంలో ఇల్లులు అన్ని బీటలు వారుతున్నాయని బొర్రవలస గిరిజనలు వాపోతున్నారు. క్వారీలు అనుమతుల కొరకు ప్రజావేదికలు,నిర్వహించినప్పుడు చెప్పిన మాటలకు క్వారీ యజమానులు చేసిన పనులకు పొంతన లేకుండా పోతుందని క్వారీల ఇచ్చిన అనుమతులను రద్దుచేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరు తున్నారు. సర్వేనెంబర్ 7లో రాతి క్వారీ యజమానులు తీసుకున్న పరిమితికి మించి క్వారీ తవ్వకాలు జరిపినట్లు బహిరంగంగా విమర్శల వినిపిస్తున్నాయి.కానీ మైనింగ్ శాఖ అధికారులు వీటిపై దృష్టి సారించాలని ఎక్కువగా తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా మైనింగ్ శాఖ ఆర్ఐ ఎన్. సతీష్ ను వివరణ కోరగా : వేపాడ మండలంలోని పెదదుంగాడ రెవిన్యూలో సర్వే నంబర్లు 7, సర్వే నంబరు 45, సర్వే నంబరు 62 లలో 12 రాతి క్వారీలు తవ్వకాలు అనుమతులు ఉన్నాయని, అలాగే వీలుపర్తి రెవెన్యూలో సర్వేనెంబర్ 6లో రెండు రాతి క్వారీలకు తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని తెలిపారు.అయితే రిగ్ బ్లాస్టింగ్ లకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదని సాధారణ బ్లాస్టింగ్లకు అనుమతులు ఇవ్వడం జరిగిందని అన్నారు.అలాగే రాతి క్వారీలలో ఎటువంటి అనుమతులు లేకుండా క్వారీ తవ్వకాలు జరిపి అక్రమంగా రవాణా జరిపినచో భూగర్భ గనుల శాఖ సాంకేతిక సిబ్బందితో పాటు రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ సిబ్బంది గస్తీ నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో గల రాతి క్వారీలలో అక్రమ తవ్వకాలు జరిపి రవాణా చేసిన వారిని 157మందికి పైగా గుర్తించి కేసులు నమోదు జరిగిందన్నారు.అలాగే వారి వద్ద నుండి రూ.19లక్షల36 వేల 508లు అపరాద రుసుం విధించి ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగిందని తెలిపారు.అలాగే వేపాడ మండలంలో రాతి క్వారీలలో అక్రమంగా ఎవరైనా తవ్వకాలు జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

కోడి పందెంపై దాడి - ఏడుగురిపై కేసు నమోదు

వల్లంపూడి ఎస్సై బొద్దు దేవి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని ఎస్.కోట సీతారాంపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం కోడిపందేం దాడి చేసి ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని వల్లంపూడి ఎస్సై బి.దేవి తెలిపారు.ఎస్.కోట సీతారాంపురం గ్రామంలో కోడి పందెం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గ్రామంలోకి వెళ్లి మాటుకాసి దాడి చేయగా కోడి పందెం నిర్వహకుల దగ్గర ఒక కోడిపుంజు,రూ.5వేల రూపాయలు,అలాగే ఏడుగురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేశారని తెలిపారు.ఈ దాడిలో వల్లంపూడి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లొట్లపల్లి రేషన్‌దుఖాణంపై 6ఎ కేసు నమోదు

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి గ్రామంలోని రేషన్ దుఖాణంపై 6ఎ కేసు నమోదయింది. సోమవారం పౌరసరఫరాలశాఖ డిటి ఎన్‌వివిఎస్ మూర్తి అకస్మికంగా డిపోను తనిఖీ చేసారు. ఈసమయంలో రికార్డులను, ఉండవలసిన స్టాక్‌ను పరిశీలించారు. విఆర్‌వో వి.లావణ్యతో కలిసి తనిఖీ చేయగా సరుకుల నిల్వలో తేడాలు గుర్తించారు. బియ్యం 272 కేజీలు అదనంగా ఉన్నాయని అలాగూ కందిపప్పు 6కేజీలు, పంచదార 19.50 కేజీలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈవిషయాన్ని గుర్తించిన సిఎస్‌డిటి ఈమేరకు డిపోలో ఉన్న సరుకుని పక్కనే ఉన్న రామయ్యపాలెం గ్రామ రేషన్‌డిపో డీలర్‌కు అప్పగించి లొట్లపల్లి రేషన్ డిపోను సీజ్ చేసారు. లొట్లపల్లి డిపో డీలర్ సిడగ రాములమ్మపై 6ఎ కేసు నమోదు చేసినట్లుగా సిఎస్‌డిటి తెలిపారు.

జనవరి 8న జరగాల్సిన శారీరక దారుఢ్య పరీక్షలు

జనవరి 11కి వాయిదా : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు జనవరి 8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించాల్సిన పి.ఎం.టి, పిఈటి పరీక్షలను జనవరి 11వ తేదీకి రాష్ట్ర పోలీసు నియామక మండలి వాయిదా వేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి శాంతిభద్రతల పరిరక్షణ విధులను పోలీసుశాఖ నిర్వహించాల్సి ఉన్నందున జనవరి 8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించాల్సిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను జనవరి 11ననిర్వహిస్తామన్నారు. కావున, జనవరి 8న పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు హాజరుకావాల్సిన అభ్యర్థులు జనవరి 11న ఉదయం 5 గంటలకు యధావిధిగా పరేడ్ గ్రౌండు నందు హాజరుకావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.కావున, అభ్యర్థులు ఈ మార్పును గమనించి, గతంలో తమకు కేటాయించిన జనవరి 8వ తేదీకి బదులుగా జనవరి 11న పోలీసు పరేడ్ గ్రౌండు నందు పి.ఎం.టి. పి.ఈ.టి. పరీక్షలకు యధావిధిగా హాజరుకావాలని కోరారు.

వేణుగోపాల స్వామిని దర్శించుకున్న కళా వెంకటరావు



విశాలాంధ్ర-వంగర: రాష్ట్ర మాజీ టీడీపీ పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు,శాసన సభ్యులు కిమిడి కళా వెంకట రావు విజయనగరం జిల్లా బొబ్బిలి లోవేణు గోపాల స్వామిని దర్శించుకున్నారు. సోమ వారం బొబ్బిలి ఎమ్మెల్యే బెబీనాయనా, మాజీ మంత్రి సృజన కృష్ణ రంగా రావు ఆహ్వానం మేరకు కళా వెంకటరావు బొబ్బిలి వెళ్లివారిరువురుతో కలిపి కళావెంకటరావు వేణుగోపాల స్వామినిదర్శించుకున్నారు. ఆలయంలో పూలంగి సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హుదూద్ ఇళ్ళను మంజూరు చేయండి

కలెక్టర్ గ్రీవెన్స్‌కు బాధితుల వినతి

విశాలాంధ్ర-జామి: తమకు గతంలో మంజూరు చేసిన హుదూద్ ఇళ్ళను తమకు అప్పగించాలని మండలంలోని అలమండ గ్రామానికి చెందిన పలువురు నిరుపేద బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో కలెక్టర్ డా. బిఆర్. అంబేద్కర్‌కు విన్నవించారు. వైస్ఎంపిపి గేదెల వెంకటరావు, గ్రామ ఉప సర్పంచ్ లగుడు దేముడులతో కలిసి బాధితులు కలెక్టర్‌కు తమ మొర వినిపించారు. అలమండ గ్రామంలో నిర్మించిన హుదూద్ గృహ సముదాయంలో 25 ఇళ్ళులు ఖాళీగా ఉన్నాయన్నారు. గతంలో ఉన్న కలెక్టర్ 11మందికి ఇళ్ళను మంజూరు చేసారన్నారు. మిగిలిన 14మందికి స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు చేయడం జరిగిందన్నారు. కానీ నేటి వరకు 1-1మందికి నిలువ నీడ లేక కేటాయించిన ఇళ్ళను అప్పగించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వైస్ ఎంపిపి మాట్లాడుతూ నిరుపేదల పట్ల కరుణ చూపాలని, వారికి కేటాయించిన ఇళ్ళను తక్షణమే ఇవ్వాలని కోరారు. వైస్ సర్పంచ్ లగుడు దేముడు మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదల పట్ల రాజకీయాలు చేయకుండా అందరూ కలిసి వారికి న్యాయం చేయాల్సి ఉందన్నారు. అధికారులకు వాస్తవ పరిస్థితిలను తెలియజేయాల్సి ఉందన్నారు.

పడకేసిన పారిశుధ్యం..

సంత గైరమ్మ పేటలో పారిశుద్ధ్యం అధ్వానం...

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం సంత గైరమ్మ పేటలో ఊరు నిండా చెత్త పేరుకుపోయి విపరీతమైన దుర్గంధంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో కూడా శుభ్రత లోపం కనబడుతుంది. దీంతో ప్రజలతో పంచాయతీ అధికారులు చెలగాట మాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మా గ్రామాన్ని శుభ్రపరచండి అంటూ గ్రామస్తులు మాట్లాడుతూ చెత్త చెదారంతో వీధులన్నీ నిండిపోయి దోమలు విపరీతంగా పెరిగిపోయావని తద్వారా అనారోగ్య పరిస్థితులకు గురవుతున్నామని గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగు చేసే ఏ ఒక్క అధికారి లేకపోవడం గమనించదగిన విషయమని వాపోతున్నారు. గత మూడు నెలల నుండి గ్రామమంతా ఎటుచూసినా చెత్తా చెదారంతో నిండిపోయిందని తెలియజేశారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు జోక్యం చేసుకొని మా గ్రామాన్ని శుభ్రంగా ఉంచే బాధ్యత చేపడతారని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

టెన్నికాయిట్ క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్: ఈనెల 11 నుండి 12 వరకు పలాసలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాల,బాలికల టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనబోయే విజయనగరం జిల్లా టెన్నికాయిట్ బాల,బాలికల జట్లు ఎంపిక తేదీ 7 -1-2025 మంగళవారం ఉదయం 9 గంటలకు సోషల్ వెల్ఫేర్ హై స్కూల్ కొప్పర్ల లో జరుగును ఈ ఎంపికలలో పాల్గొనదలచిన క్రీడాకారులు 1- 4 -2006 తర్వాత పుట్టిన వారే ఉండవలెను ఆధార్ కార్డు తీసుకుని రావలెను అని సత్యనారాయణ తెలిపారు వివరాలకు 9491761126 ఫోన్ లో సంప్రదించగలరని తెలిపారు.

ఈ ప్రాంతానికి తెంటు చేసిన సేవలు ఎనలేనివి..

విశాలాంధ్ర-బాడంగి: ఈ ప్రాంతానికి దివంగత కీర్తిశేషులు ఎమ్మెల్యే తెంటు జయప్రకాష్ చేసిన సేవలను మరవలేమని బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు కొనియాడారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై ఈ ప్రాంతానికి అనేక అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీకి సేవలు అందించడం తోపాటు పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. ఆయన లేని లోటు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు కనిపిస్తుందని అన్నారు. ఆయన నమ్ముకున్న కార్యకర్తలకు అభిమానులకు తను ఎప్పుడు అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్ సతీమణి సత్యవతమ్మ తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రవిబాబు, మాజీ ఎంపీపీ బొంతలు త్రినాధ్ నాయుడు, మండల వైస్ ఎంపీపీ సింగరెడ్డి భాస్కరరావు, ఎంపిటిసి పాలవలస గౌరి, దేవరపల్లి శ్రీనివాసరావు, సర్పంచులు కండి రమేష్, వంగపండు పద్మావతి, చప్ప తిరుపతి నాయుడు, చప్ప శివుడు నాయుడు, ఆవు సత్యనారాయణ, తెంపు చిరంజీవి రావు, లచ్చుపతుల సత్యం తో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

ఐసీడీఎస్, హెల్త్, విద్య, సచివాలయ సిబ్బంది కి శిక్షణ

విశాలాంధ్ర-గుర్ల: కిషోరి వికాసం ఫేజ్ 2 లో భాగంగా మండల స్థాయిలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఆరుద్ర ఆధ్వర్యంలో ఐసీడీఎస్, హెల్త్,విద్య, సచివాలయం సిబ్బంది కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో బాలికలే కాదు బాలుర కి కూడా విద్య,ఆవశ్యకత తెలియజేస్తూ, వారిని గ్రూప్స్ గా ఏర్పాటు చేసి వారి మానసిక పరిస్థితిని గమనించి వారు నివసించే పరిసరాలు దృష్టిలో పెట్టుకొని ఆహార ఆరోగ్య విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడానికి గ్రామస్థాయిలో స్కూల్ టీచర్,సచివాలయం సిబ్బంది, అంగన్వాడి,గ్రామ సర్పంచ్, సంబంధిత ఐసీడీఎస్ సూపర్వైజర్ అందరూ కలిసి సమిష్టి గా పాల్గొనాలి అని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం బాల్యవివాహాలు జరగడానికి ముఖ్య కారణం16 నుండి17 సంవత్సరాల పిల్లలు ఎక్కువగా విద్య కు దూరంగా ఉంటున్నారు. ఆ కారణంగా అమ్మాయిలు ఎక్కువగా బాల్య వివాహానికి గురవుతున్నారు. అలాగే అదే వయసు లో ఉన్న బాలురు కూడా వ్యసనాలకు గురి అవుతున్నారు. అప్పటి నుండి అబ్బాయిల జీవితాలు కూడా నాశనం అవుతున్నాయి కావున కిషోరివికాసం ఫేజ్ 2 కార్యక్రమం ద్వారా సమాచారం అందరికీ తెలియజేసి సమాజంలో మార్పుకి అందరూ సాయశక్తుల కృషి చేయాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుబాబు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో

బి.టెక్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ లో సోమవారం ఉదయం హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్ వేర్ కంపెనీ నెక్సవో. ఏఐ హైదరాబాద్ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంగణ ఎంపికలకు బి.టెక్ అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు మన కాలేజీ విద్యార్థులుతో పాటు అవంతి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో కలిపి మొత్తం 251మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏఐ అనుబంధ డిజిటల్ మార్కెటింగ్ తో పాటు విభిన్న అప్లికేషన్స్ సంబంధించిన సాఫ్ట్ వేర్ ను తయారుచేస్తుంది. అలాగే ఏఐ సహకారంతో స్టూడెంట్ మరియు టీచర్ అసెస్మెంట్ కు సంబంధించి సాఫ్ట్ వేర్ ని కూడా తయారు చేస్తుంది.ఈ ప్రాంగణ ఎంపికలు నెక్సవో.ఏఐ హెచ్.ఆర్ టీమ్ ఎమ్.రణదీప్ ఆపరేషన్స్ మేనేజర్,వి. మౌనిక ఏఐ దెవలపర్, ఐ.సునీల్ టెక్నికల్ మేనేజర్, పి.హర్షిత హెచ్ఆర్ ఆపరేషన్స్ వారు ఆధ్వర్యంలో విద్యార్థులకు బృంద చర్చలు,టెక్నికల్ పరీక్ష మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించి 21 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.వీరికి వార్షిక వేతనం 3 లక్షలు ఉంటుందిని తెలియచేసారు.ఈ ప్రాంగణం ఎంపికలు వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్ కుమార్,కాలేజ్ ప్లేస్మెంట్ అధికారి అభిలాష్ పర్యవేక్షణలో జరిగాయిని తెలిపారు.

క్రీడల్లో రాణిస్తున్న చిన్నారి

జాతీయస్థాయి క్రీడా పోటీలకు కెప్టెన్గా మండల ధనలక్ష్మి

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పిట్ట కొంచెం కూత పిట్ట కొంచెం కూత ఘనం అనే చందంగా క్రీడల్లో రాణిస్తున్న గరికివలస జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థిని మండల ధనలక్ష్మి ఇటీవల రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు పిడి మల్లికార్జునరావు తెలిపారు.నవంబర్ నెలలో జరిగిన రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో విజయ నగరం జిల్లా జట్టుకు కెప్టెన్గా ప్రాతినిత్యం వహించి విజయానికి తోడ్పడి అత్యున్నత జాతీయస్థాయి పోటీలకు కొల్హాపూర్ లో మహారాష్ట్ర ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిత్యం వహిస్తున్నట్లు మారుమూల పల్లె నుంచి రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో క్రీడా పోటీలు విజయం సాధించడం పథకాల సాధించడంతో గ్రామ స్తులు పాఠశాల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గ్రామ సర్పంచ్ సన్యాసమ్మ ఎంపీటీసీ శ్రీదేవి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు గ్రామ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

మద్యం మత్తులో దారుణ హత్య

కూలీ డబ్బులకోసం ప్రాణస్నేహితుల మధ్య గొడవ

విచారంలో ఏరుకొండ గ్రామం

విశాలాంధ్ర-పూసపాటి రేగ: మద్యం మత్తు ప్రాణ స్నేహితులను చంపుకునేలా ప్రేరేపించగలదని మరోసారి రుజువయింది. పూసపాటి రేగ మండలంలో ఏర్రికొండ గ్రామంలో ఆదివారం రాత్రి ఈ విషాదం జరిగింది .స్థానికుల కథనం ప్రకారం... గ్రామం లో గొర్లె పవన్ , బొంతు అప్పల నాయుడు మంచి మిత్రులు. కలిసి భవనాలకు రంగులు వేసే పనిచేస్తుంటారు. రోజు లాగే పని పూర్తి చేసుకొని ఇద్దరు ఒకే ద్విచక్ర వాహనంపై తమ ఊరు వస్తూ మధ్యలో అలవాటు ప్రకారం కొప్పర్ల వద్ద మద్యం సేవించి కూలీ డబ్బులు పంచుకునే క్రమంలో చిన్న పాటి వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో మళ్ళీ ఇద్దరు ఒకే వాహనం పై ఇంటికి వచ్చి పవన్ ఇంటివద్ద దిగుతుండగా ఇద్దరు మళ్ళీ గొడవ పడటం తో గొర్లె పవన్(21)ను అప్పలనాయుడు రంగులు వేసేందుకువాడే కత్తి తో మూడు పొట్లు పొడిచాడు. ఈ ఘటనలో పవన్ అక్కడి కక్కడే మృతిచెందాడు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్యదర్శి పై ఫిర్యాదు చేసిన సర్పంచ్

విశాలాంధ్ర-భోగాపురం : ఉపాధి హామీ పథకంలో పల్లె పండుగ పనులకు పంచాయతీ తీర్మానం లేకుండా నాలుగు పనులు మంజూరు అయ్యాయని దల్లిపేట సర్పంచ్ సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ సంతకం లేకుండా నాలుగు పనులు మంజూరుకు ప్రతిపాదించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దల్లి పేట గ్రామ పంచాయతీ పరిధిలో గత ఏడాది ఆగస్టు నెలలో 51 పనులకు తీర్మానం చేశారు. అప్పటి పంచాయతీ కార్యదర్శి రమేష్ ఈ తీర్మానాన్ని మండల పరిషత్ పంపగా అక్కడి నుంచి జిల్లా పరిషత్ కి మండల పరిషత్ పంపించారు. కానీ ఇటీవలి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రిజ్వాన్ మాత్రం పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్తు తీర్మానం చేయకుండా నేరుగా నాలుగు పనులకు ప్రతిపాదన చేసారు. తీర్మానం లేకుండా ఎలా పనులు మంజూరు చేశారంటూ సర్పంచ్ దల్లి కాంత ఎంపీడీవోకు, ఈ ఓ పి ఆర్ డి కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీడీవో కిషోర్ కుమార్ మాట్లాడుతూ దీనిపై ఈ ఓ పి ఆర్ డి తో విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు ఇస్తామని అన్నారు.

సిబిఎం స్కూల్ స్థల వివాదంలో అమ్మిన, కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

స్కూల్ రిజిస్ట్రేషన్ తక్షణమే రెన్యువల్ చేయాలి

వామపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో సుమారు 110 సంవత్సరములు చరిత్ర కలిగిన సిబిఎం బాలికల ఉన్నత పాఠశాల స్థలం సుమారు రెండు ఎకరాల భూమిని సిబిఎం ట్రస్ట్ కాకినాడ కి చెందిన రత్నకుమార్ హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా బొబ్బిలిలో ఉన్న వైస్సార్సీపీ నాయకుడు తూముల భాస్కర్ రావు కు తప్పుడు రిజిస్ట్రేషన్‌చేసి అన్యాక్రాంతం 2023లో సుమారు 9నెలలు క్రితం విజయనగరం జిల్లా చీపురుపల్లి లో సడి చప్పుడు లేకుండా డాక్యుమెంట్ నెంబర్ 5671/2023లో రిజిస్ట్రేషన్ చేసి భూమి టైటిల్ డీడ్ ప్రకారం 20సెంట్లు స్థలం 1558.9 చదరపు గజాలలోకి మార్చి రిజిస్ట్రేషన్ చేయటం లో గతంలో ఉన్నటువంటి బొబ్బిలి సబ్ రిజిస్టరు. బొబ్బిలి రాజేశ్వరరావు, బొబ్బిలి ఆర్డీవో శేష శైలజా లో సహకారంతో చీపురుపల్లి సబ్ రిజిస్టర్ సిబిఎం స్కూల్ స్థలం రిజిస్ట్రేషన్ చేసారని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న ఆరోపించారు.అమ్మినవారిపైన కొన్న వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి. స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఆర్డిఓ కార్యాల యంలో సిపిఐ పార్టీ. కాంగ్రెస్ పార్టీ. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు కి వినతిపత్రం అందజేశారు . అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద మధ్యతరగతి దళిత బాలికల విద్య కోసం అందించిన సుమారు 100కోట్లు విలువ చేసే సిబిఎం స్కూల్ భూ ములు ను కోమటపల్లి లో ఉన్న పనికిరాని విలువ లేని భూములుతో బాధలయింపు చేశామని చెప్పడం సిగ్గుచేటుని. వెంటనే ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించి సిబిఎం స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో వామ పక్ష, విద్యార్థి, యువజన సమాఖ్య,కాంగ్రెస్ పార్టీ, పూజా సంఘాల ఐక్యవేదిక నాయకులు తో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్జ్ మువ్వల శ్రీనివాసరావు. ఎమ్మార్పీఎస్ బొబ్బిలి నాయకులు కింతల రాము సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిలిచిపోయిన గూడ్స్ రైలు

ఆలస్యంగా నడిచిన కిరండోల్ పాసింజర్

ట్రాక్ దాటేందుక ఇబ్బందులు పడ్డ స్థానికులు



విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండల కేంద్ర మైన ఎస్.కోట పుణ్యగిరి రోడ్డు లో ఉన్న రైల్వే లైన్ పై నాల్ కో పౌడర్ తరలించే గూడ్స్ రైలు సాంకేతిక లోపం కారణంతో ఆగిపోయింది. సోమవారం ఉదయం 7:30 గంటల సమయంలో విశాఖపట్నం నుంచి కిరండోల్ వైపు వెళుతున్న ఈ రైలు అకస్మాత్తుగా ఆగింది. దీనికి కారణం ఇంజిన్ వెనుక భాగంలో ఉన్న రెండు గూడ్స్ ట్యాంకర్ లు బ్రేకులు పట్టేసాయని దీంతో రైలు ఆగిపోయిందని పలువురు తెలిపారు. వెంటనే ట్రైన్ డ్రైవర్ ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారులకు చెప్పడంతో వారు హుటాహుటిన చేరుకున్నారు. ఇంజన్ వెనక భాగంలో ఉన్న బోగీలను వేరుచేసి మిగతా భోగీలను పంపించారు. దీంతో రెండు గంటలపాటు ఈ రైలు ఆగిపోయింది. దీనితో విశాఖపట్నం నుండి కిరాండల్ వెళ్లే పాసింజర్ రైలు గంటన్నర ఆలస్యంగా వెళ్ళింది.ఈ మార్గంలో ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు చాలా ఇబ్బందులు పడ్డారు. పట్టాలపై ఇబ్బందులు పడుతూ నడిచారు. ఇదే సమయంలో నాల్కో గూడ్స్ లో ఉండే పౌడర్ కోసం పలువు రూ ప్రయత్నించగా వారిని ఆర్పీఎఫ్ సిబ్బంది అడ్డుకున్నారు. ఇటువంటి సాంకేతిక లోపంతో 2నెలలు క్రితం కూడా ఇదే రైల్వే గేట్ లో కిరండల్ వెళ్లే గూడ్స్ రైలు సాంకేతిక లోపంతో నిలిచిపోయింది దీంతో బర్మా కాలనీ . పుణ్యగిరి. కాలేజీకి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నిస్వార్థ, నిరాడంబర జీవితాన్ని గడిపానన్న సంతృప్తి ...

మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రొంగలి పోతన్న



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : 53 ఏళ్ల తన రాజకీయ, సామాజిక రంగాల్లో నిస్వార్థ నిరాడంబర జీవితాన్ని గడిపానన్న సంతృప్తి తనకుందని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రొంగలి పోతన్న తెలిపారు. స్థానిక మండపం వీధిలో గల ధవళ సర్వేశ్వరరావు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను 1971 లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందానని, అంతకుముందు ప్రముఖ కార్మిక నాయకుడు మొదిలి సత్యం నాయకత్వంలో కార్మిక నాయకుడిగా పని చేశానన్నారు. సుమారు 45 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ లో కొనసాగిన ఆయన కార్యకర్త నుంచి జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి అధ్యక్షులుగా కూడా పనిచేశానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లో జిల్లాలో మాజీ మంత్రి పెనుమత్స సాంబశివరాజు మొదలు చాలామంది నాయకులవద్ద పనిచేసి, వారి మన్ననలు పొందినట్లు పేర్కొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ, సేవా రంగాల్లో పని చేసిన కాలంలో నిబద్ధతతో పనిచేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో, ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి, జయంతి స్మారక జిల్లా గ్రంథాలయ సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగే సభా కార్యక్రమంలో తన స్వీయ రచన ' నేను - నా జీవితం 'పుస్తకాన్ని స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. జట్టు వ్యవస్థాపకులు డొల్లు పారినాయుడు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో, పలువురు ప్రజాప్రతినిధులు, సాహితీ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు ధవళ సర్వేశ్వరరావు, సీహెచ్ చిన్నయ్య, మజ్జి కాంతారావు, భాష పాల్గొన్నారు.

రహదారి కోసం చెరువు గట్టును తవ్వేసిన ఘనులు

విశాలాంధ్ర - భోగాపురం : రహదారి కోసం దర్జాగా చెరువు గట్లును తవ్వేసిన ఘటన ముంజేరులో జరిగింది. రహదారి కోసం ఏకంగా చెరువు గట్టును తవ్వేశారు. ఇది గమనించి రెవెన్యూ అధికారులు యధావిదిగా చెరువు గట్టును కప్పారు. మండలంలోని ముంజేరు రెవెన్యూ పరిధిలోని రాళ్ల చెరువు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రహదారి కోసం ఇటీవలి చెరువు గట్టును తవ్వేశారు. తహసీల్దార్ ఎం సురేష్ ఆదేశాల మేరకు వీఆర్వో శ్రీనివాసరావు చెరువుగట్టును పరిశీలించారు. చెరువుగట్టు తవ్వేసినట్లు గుర్తించి వెంటనే జెసిబిని తెప్పించి చెరువుగట్టును యధావిధిగా తయారు చేశారు. దీనిపై తహసిల్దార్ మాట్లాడుతూ చెరువుగట్టును రహదారి కోసం తవ్వేసినట్లు సమాచారం వచ్చింది. దీనిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నాము. ఎవరు తవ్వేరనేదానిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని విఆర్వోను కోరడం జరిగిందని అన్నారు.

కొనసాగుతున్న పోలీసు కానిస్టేబులు ఉద్యోగాల నియామక ప్రక్రియ

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోమవారం నిర్వహించిన 6వ రోజు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 550 మంది మహిళా అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 346 మహిళా అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతోపి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీవకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత స్వయంగా పర్యవేక్షించారు. మహిళా అభ్యర్థులకు పి.ఎం.టి,పి.ఈ.టి. పరీక్షలను నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని నియమించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అవసరం అనుమతించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్ మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, బరువులను నిర్ధారించి, అర్హత సాధించిన మహిళా అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, యూనివర్స్, ఎం.వీరకుమార్, ఎస్.బాపూజీ, టి.ఎస్.శ్రీనివాసరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురు పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.

బాధితుల సమస్యలను తక్షణమే చట్టపరిధిలో పరిష్కరించాలి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకుప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, సోమవారం నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా 17 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 2, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసాలకు పాల్పడినట్లుగా 4,ఇతర అంశాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలనుపరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలుచేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ ఎస్.శంకరరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర ఆసుపత్రి సేవలపై దృష్టి సారించండి : భీశెట్టి బాబ్జి

సర్వే నివేదికను కలెక్టర్ ,జెడ్పీ చైర్మన్ కి అందచేసిన పౌరవేదిక ప్రతినిధులు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లా కేంద్ర సర్వజన ఆసుపత్రిలో ప్రజలకు అందు తున్న సేవలపై దృష్టి సారించి మరిన్ని మౌలిక సదుపాయాలు పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్,జెడ్పీ చైర్మన్ తో సమావేశమై జిల్లా పౌరవేదిక బృందం కేంద్ర ఆసుపత్రి లో రోగులకు అందుతున్న సేవలు,మౌలిక సదుపాయాల పై చేసిన సర్వే నివేదికను అందచేసి వివరాలపైచర్చించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఊహించని రీతిలో ఓపి,ఐపీ పెరిగి పోతోందని, డాక్టర్లు, రోగులు ఇరుకు గదుల్లో ఉండి నలిగిపోతున్నారని ప్రస్తుతం ఉన్న(జిజిహెచ్) జిల్లా కేంద్ర ఆసుపత్రిని వెంటనే ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించాలని,కేంద్ర ఆసుపత్రి ప్రాంగణంలో న్యూరో సర్జరీ, న్యూరో మెడిసిన్, నేఫ్రాలజీ, యూరాలజీ, మెడికల్ అంకాలజీ,కార్డియాలజీ లతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహించాలని కోరార్లు. ,ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో అత్యంత అవసరమైన క్యాథ్ ల్యాబ్,రోడ్డు ప్రమాదం జరిగితే తక్షణమే వైద్యం అందించే ట్రామాకేర్ సెంటర్ లేదని,ఆసుపత్రి ప్రాంగణంలో అత్యవసరంగా రోగుల బంధువులను ఆదుకునేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, కిడ్నీ రోగులకు వైద్యం అందించే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలో పరిపాలన తో పాటు,మౌలిక సదుపాయాలు పరిశీలించే సిఎస్ ఆర్ఎంఓ(సివిల్ సర్జన్ రెసిడెంటల్ మెడికల్ ఆఫీసర్)ఆర్.ఎంవో లేరని, అత్యవసరం గా జేసీ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని,కేంద్ర ఆసుపత్రినుండి ప్రతి చిన్న రోగానికి విశాఖపట్నం రిఫరల్ చేస్తున్నారనే ఆరోపణ ఉందని,రోగులు బంధువులు విశ్రాంతి భవనం లేదని,అంబులెన్స్ లు కూడా అందుబాటులో లేవని కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు, కార్యక్రమంలో పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,ఉపాధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు, కార్యదర్శి తుమ్మగంటి రామ్మోహన్, పొన్నాడ కనకాచారి, ఇప్పలవలన గోపాలరావు, మమ్ముల తిరుపతి రావు,నాలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల శ్రద్ద వహించండి

ఉపాధ్యాయులకు ఎంఇవో-2 గంగరాజు

విశాలాంధ్ర-జామి: విద్యార్థుల అభ్యసన,వారికి కల్పిస్తున్న భోజనవసతి తదితర అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖాధికారి-2 కె. గంగరాజు ఉపాధ్యాయులకు సూచించారు. సోమ వారం ఆయన రోజువారీ తనిఖీలలో భాగంగా మండలంలోని కిర్ల, గొడుకొమ్ము గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలను తనిఖీ చేసారు. ముందుగా విద్యార్థుల ప్రగతిని తనిఖీ చేసారు. విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకం అమలును పరిశీలన చేసారు.అనంతరం ఉపాధ్యాయులతో పాఠశాలల్లో ఉన్న సమస్యలపై చర్చించారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నాం...

హౌసింగ్ డిఇ ఇ పి అప్పయ్య

విశాలాంధ్ర-బాడంగి: నియోజవర్గ పరిధిలో మంజూ రైన ఇల్లు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని హౌసింగ్ డిఇ ఇ అప్పయ్య అన్నారు నియోజవర్గానికి పి ఎం ఏ వై పథకం కింద 10604 ఇల్లు మంజూరయ్య అన్నారు. ఇప్పటికే సుమారు7690 ఇల్లు నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. 925 ఇల్లు పనులు ప్రారంభించక పోవడంతో వాటిని రద్దు చేయుటకు సూచించమని అన్నారు. మిగతా ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. మండలానికి 1443 ఇల్లు మంజూరు కాగా 1155 ఇల్లు నిర్మాణ పనులు పూర్తి అయ్యే అన్నారు. 127 ఇళ్లను రద్దు చేయడం జరిగిందన్నారు. లబ్దిదారులు అందరు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఒక వినతి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 1 వినతి వచ్చింది. సోమ వారం విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 1 వినతి వచ్చింది. కమిషనర్ పల్లి నల్లన్నయ్య వినతిని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఒక వినతి వచ్చిందన్నారు. సమస్య పరిష్కారానికి సంబంధిత విభాగ అధికారులకు ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తెర్లాం: యూటీఎఫ్ ఆధ్వర్యంలో కాకినాడ లో జరుగుతున్న 17 వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు హాజరైన తెర్లాం మండల యు టి ఎఫ్ సభ్యులు. మండలం యూటీఎఫ్ తరుపున జి. శంకరరావు, బి. సురేష్, జి. గణపతి, పి. పైడిరాజు ఎల్విన్ రాములు,జి. సురేష్,ఈ.గణేష్,లు హాజరయ్యారని ఒక ప్రకటనలో విలేకర్ల తో తెలిపారు.

మూడు తరాల రైతులకు చావే శరణ్యమా..

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మూడు తరాలుగా తాతల కాలం నాటి నుండి భూములను సాగు చేసుకుంటూ జీవనాధారం చేసుకుంటున్న రైతులకు గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగా చావులే శరణ్యంగా మిగిలాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి మండలం అలజంగి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని బాధిత రైతుల బాధలను సంబంధిత రెవెన్యూ అధికారులకు వివరించారు. అలజంగి ఎలకల పేట గ్రామాలకు చెందిన పలువురు రైతులు పిరికి సర్వేనెంబర్ 22లో సుమారు 138 ఎకరాల భూములను తాతల కాలం నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తాజాగా ఆ భూములన్నింటినీ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వలన రైతులు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన సర్వేల కారణంగా గ్రామ పరిధిలో గల భూములన్నీ మఠం పేరుతో ఉన్నందున నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయినట్లు తేటతెల్లమవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. గతంలో వన్ బీ లు, బ్యాంకు రుణాలు, తోటపల్లి కాలువకు అవసరమైన భూములను తీసుకొని ప్రభుత్వం పరిహారం అందజేసిన భూములే ప్రస్తుతం నిషేధిత జాబితాలోకి చేర్చడం విచారకరమన్నారు. విద్యుత్ శాఖ అధికారులు టవర్లు నిర్మాణం చేసి సంబంధిత రైతులకు నష్టపరిహారం అందజేసిన భూములు సైతం నిషేధిత భూముల జాబితాలోకి ఎలా వెళ్లాయని ప్రశ్నించారు. ప్రస్తుతం ఆ భూములు సాగు చేసుకుంటున్నా రైతులు కి ఇటువంటి అమ్మ కాలికి గాని కొనుగోలుకు గాని ఉపయోగపడక పోవడంతో పిల్లల పెళ్లిళ్లు చేయడానికి, నూతన గృహాలు నిర్మించుకోవడానికి అవసరమైన డబ్బులు కోసం భూమిని అమ్మ చూపుతున్న రైతులకు నిరాశ ఎదురవుతుందన్నారు. ఈ పరిణామాలు కారణంగా రైతులకు చావులే శరణ్యంగా మిగిలాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిషేధిత జాబితాలో గల భూములను సరిచేసి రైతులకు అందజేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులను అధికారులు తక్షణమే అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మఠం పేరుతో 22 ఏ జాబితాలో చేరిన నిషేధిత భూముల బాధితుల జాబితాలో తాను కూడా ఒక బాధితుడైనని గద్దె బాబురావు వివరించారు. మఠం పేరుతో ఉన్న ఆ భూములు కి సాగు చేసుకుంటున్నా రైతులనే పూర్తి హక్కుదారులుగా గుర్తించి వారికి శాశ్వత ధ్రుపత్రాన్న అందజేయాలని ఈ సందర్భంగా గద్దె సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీటీసీ సనపతి శ్రీనివాసరావు, తాసిల్దార్ ఎం రాజారావు, చీపురుపల్లి తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు, రెవెన్యూ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వీరనారాయణలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట మండలం వీరనారాయణ గ్రామంలో రెవెన్యూ సదస్సు మండల రెవెన్యూ అధికారి అరుణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఒబ్బిన సన్యాసి నాయుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా రి సర్వే లో జరిగిన పొరపాట్లు సరిదిద్దుకోవాలని తెలియజేశారు అరుణ కుమారి మాట్లాడుతూ ఐపిఎం లు విడగొట్టుటకు ఎటువంటి ఫీజులు చెల్లించనవసరం లేదని కూటమి ప్రభుత్వం జనవరి మూడున జీవో నెంబర్ ఒకటి విడుదల చేసింది అన్నారు ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆఫీస్ నుండి సంధ్య కళ్యాణి వీఆర్వో అప్పలరాజు పంచాయతీ సెక్రెటరీ బంగారు నాయుడు సచివాలయం సర్వే షేక్ మదీనా జడ్పిటిసి మమ్ములూరు వెంకటలక్ష్మి సర్పంచ్ మమ్ములూరు సరోజిని ఎంపీటీసీ బోజంకి వెంకటలక్ష్మి మాజీ ఎంపీటీసీ గోవిందా మాజీ సర్పంచ్లు కిలపర్తి జగదీష్ మమ్ములూరి సోంబాబు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమన్నారు రాజగోపాల్ స్వామి ఆలయంలో ధనుర్మాస విశేష పూజలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: కొత్తపేటలో కొలువై ఉన్న శ్రీమన్నార్ రాజగోపాల్ స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస విశేష పూజలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.. ధనుర్మాస సందర్భంగా ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేయడం జరుగుతుందని ఆలయ ప్రధాన పూజారి ఫణిహారం మణిబాబు తెలిపారు.. అందులో భాగంగా ఈరోజు వివిధ రకాల కూరగాయలతో శాకంబరీ అమ్మవారి రూపంలో గోదాదేవిని అలంకరించామని అన్నారు.. రేపు రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామికి వివిధ రకాల పుష్పాలతో పూలంగి సేవ చేయడం జరుగుతుందని భక్తులు విశేషంగా వచ్చి దర్శించుకోవాల్సిందిగా కోరారు.. అదేవిధంగా 10వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ (ఉత్తర) ద్వార దర్శనంకు ఆలయ ఈవో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.భక్తులందరూ విచ్చేసి స్వామివారి దర్శించుకోవాల్సిందిగా కోరారు.

పూలంగి సేవ కు భక్తులు నుండి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: బొబ్బిలి రాజవం శీయుల ఇలవేల్పు, బొబ్బిలి ప్రాంత రక్షకులు శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి వారికి ప్రతియేటా ఎంతో వైభవంగా నిర్వహించే పూలంగిసేవ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు(బేబీ నాయన) ఆద్వర్యంలో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామివారి మంగళా శాసనాలతో మరియు ఆలయ అర్చక పరివారం నిర్ణయం మేరకు పూలంగి సేవ ఘనంగా నిర్వహించారు. భక్తులు కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణ సీఐ కె సతీష్ కుమార్ ఆద్వర్యంలో ఎస్సై రమేష్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీశ్రీశ్రీ వేణు గోపాల స్వామి ఆశీస్సులు పొందారు. మంగళవారం 108 పూల బుట్టలతో పుష్పయాగం నిర్వహించనున్నట్లు భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని శ్రీ వేణుగోపాల స్వామి వారి కృపకుపాత్రులు కావాలని కోరారు.

ఘనంగా నిర్వహించిన జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: పారా స్పోర్ట్స్ అసోసియేషన్ విజయనగరం వారి ఆధ్వర్యంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి సహకారంతో జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు సోమవారం రాజీవ్ స్టేడియం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ వి. రామస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రన్నింగ్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, షాట్ పుట్ క్రీడలకు వివిధ విభాగాల వారీగా పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలకు జిల్లా నుండి 70 మంది పారా క్రీడాకారులు పాల్గొనగా ఉన్నత ప్రతిభ కనబరచిన 33 మంది క్రీడాకారులను ఈ నెల 30న గుంటూరులో జరిగబోయే రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని తెలిపారు. ఈ పోటీలలో పారా అసోసియేషన్ ఆఫ్ విజయనగరం గౌరవ అధ్యక్షులు కె.దయానంద్, జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి జి. శ్రీకాంత్, మానవ హక్కుల కమిషన్ చైర్మన్ వద్దాది మల్లేశ్వరరావు, జిల్లా స్పోర్ట్స్ ఆథారిటి ప్రతినిధులు అర్జీ శ్రీనివాసరావు, ఎన్. ప్రకాష్, పారా స్పోర్ట్స్ ప్రతినిధి లక్ష్మి, శ్రీకాకుళం అధ్యక్షులు టి. రాము, కోచ్ లు పి. సతీష్, మధు పాల్గొన్నారు.

అపుస్మా ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యాల సంఘం (అపుస్మా) జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారం స్థానిక సన్ స్కూల్లో నిర్వహించారు బీసెంట్ పాఠశాల ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు తులసి ప్రసాద్, సుంకర శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రతినిధి రాయలసీమ జిల్లాల శాసనమండలి సభ్యులు వి రామచంద్రారెడ్డి, అపుస్మా వ్యవస్థాపక సభ్యులు, కన్వీనర్ కెవి కృష్ణారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో తమ సంఘం నుండి రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారని ఆయన గెలుపుకు మూడు జిల్లాల ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ప్రయత్నం చేయాలన్నారు. గతంలో పనిచేసిన మూడు జిల్లాల పూర్వపు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులంతా ఎన్నికల్లో పాల్గొని శ్రీనివాసరావు గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మూడు జిల్లాలలో ఉండే ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులంతా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ విజయనగరం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణ జి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వి రమేష్ బాబు పూర్వ కమిటీ అధ్యక్షులు ఎస్ వి లక్ష్మి, కార్యదర్శి రవితేజ, గౌరవ అధ్యక్షులు అనిల్ కుమార్, కోశాధికారి శ్రీనివాస్, శేఖర్, శ్రీను, ఫోర్ట్ సిటీ మధు, డాక్టర్ సుంకర శ్రీనివాసరావు తదితర పాఠశాలల యాజమాన్యాలు తమ మద్దతును ప్రకటించాయి.

ఘనంగా యు టి ఎఫ్ మహాసభలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : పిఠాపురం రాజా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల ఐదు నుండి 8 వరకు జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహించాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు జిల్లా కార్యదర్శి రాష్ట్ర కౌన్సిలర్ ఏ సత్య శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ మహాసభల్లో ఉపాధ్యాయుల సమస్యల పైన చర్చించడం జరిగిందన్నారు. 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు పేరుతో జరుగుచున్న ఈ సదస్సులు విజయవంతంగా ముగిస్తూ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జి పద్మావతి ఎం సింహాద్రి నాయుడు మూడు మండలాల యూత్ ప్రతినిధులు జీ లక్ష్మణ్ నాయుడు బి రాజశేఖర్ డి భూపతి చింత రామకృష్ణ మజ్జి హరికృష్ణ ఎం రమేష్ సూరి శ్రీను కే వై శాస్త్రి అంబల్ల రామ్మోహన్ వద్దాది శ్రీను తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ తీర్మానం లేకుండా పల్లె పండుగ పనులు

క్రమశిక్ష వల్లనే ఉన్నత స్థితి

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజికి అభినందనలు తెలిపిన ప్రొఫెసర్లు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : క్రమ శిక్షణాయుతమైన జీవితం ఉన్నత శిఖరాలకు బాటలు వేస్తుందని ప్రముఖ వైద్యులుప్రొఫెసర్ ఆనందరాజు,ప్రొఫెసర్ జయకుమారి అన్నారు. ఒకప్పటి తమ విద్యార్థి...తరువాత కాలంలో తమ సాహచర్యంలో పనిచేసే సహోద్యోగి,నేడు ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు వహిస్తున్న డాక్టర్ డివిజి శంకరరావు నుసోమవారం ప్రొఫెసర్ ఆనందరాజు, ప్రొఫెసర్ జయకుమారి ప్రత్యేకంగా అభినందించారు. పిజి విద్యార్థిగా శంకరరావు విద్యాభ్యాసం నాటి జ్ఞాపకాలను,తరువాతమిమ్స్ ఆసుపత్రిలో సహోద్యోగిగా పనిచేసిన అనుభవాలను వారిరువురు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఆనందరాజు, ప్రొఫెసర్ జయకుమారి లను డాక్టర్ డివిజి శంకరరావు ఉచిత రీతిన సత్కరించడంతో పాటు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఈఓ కె.ఆర్.పేట ఎంపీయుపి పాఠశాల సందర్శన



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కృష్ణా రాయుడుపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు సోమవారం సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు ,పాఠశాల టాయిలెట్స్, కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించిన అనంతరం విద్యార్థులతో తెలుగు,ఇంగ్లీషు చదివించడం, రాయించడం,చతుర్విధప్రక్రియలు చేయించడం,విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.